# నేను తప్పుచేశానా?

రచన: వెం. చా. శా.

సుబ్బారావుకు ఖుషు మనసులోలేదు. ఆ చీటీచూసుకొని నిర్ఘాంతపోయినాడు. ఆ చీటీ తీసుకవచ్చినవాణ్ణి అడిగాడు సుబ్బారావు "ఏమిటి విషయం?" అని. అమ్మగారు మీకిచ్చి రమ్మన్నారండీ అన్నాడు వాడు. సుబ్బారావు కేమీ బోధపడలేను. అమ్మగారెవరు? చీటి ఇవ్వడమేమిటి అని...చాలాసేపు ఆలోచించాడు ... ఓహో ...ఆవిడా...మహాదేవాంతకురాలల్లేవుందే అనుకుని వూరుకున్నాడు ఎవరో గుర్తుకొచ్చినట్లుగా. "మీతో మాట్లాడుదామని ఎంతో అనుకుంటున్నాను. రోజు కనపడుతు వుంటారు మీరు ఇటువైపుగా వెళ్తూ...ఎన్నాళ్లనుంచో అనుకుంటున్నాను. మీరు మాయింటికి ఒక్కసారి వచ్చిపోతే చాలసంతోషం..." అని వుంది ఆచీటీలో. మరోసారి చూశాడు చీటీని. అక్షరాలు ముత్యాల్లాగు వున్నవి.

సుబ్బారావుకు ఆలోచన్లు బయలుదేరినయి. ఒకదానికి ఒకటి అతుకులు పెడ్తున్నాడు. తను కల్లోకూడా అనుకోలేదు. ఈసత్కారం, ఆహ్వానాలు జరుగుతాయని చాలాసేపు ఆలోచించి తనను ఒకావిడ ప్రేమించింది అనే నిర్ధారణకువచ్చాడు. తనస్నేహితులు కొంతమంది "నేను ఆవిణ్ణి ప్రేమించాను. ఆవిడ నన్ను ప్రేమించింది." అనే ప్రణయగాథలు చెప్తుంటే సుబ్బారావు ఆశ్చర్యపడేవాడు "ఓరే! నన్నెవరూ ప్రేమించరేం?" అని అనుకునేవాడు. "నేను ఆ బ్రహ్మానందరావుకన్నా బాగాలేనూ నేనూ షోగ్గావుంటానే" అని అనుకుండేవాడు. ప్రేమమయమే జగమూ అన్నమాటలు జ్ఞాపకానికివచ్చినయి. ఎవరో ఆడవాళ్ళు తమంతట తామే అతనిదగ్గరకు వస్తున్నారు. మొదట్లో అతని ప్రమేయంలేకుండా దీనికికారణంఏమిటి? నేను ఎర్రగా...పుల్లగా వున్నాను...నాముఖం బావుంటుంది...అని అనుకుంటూ అద్దంలోకి అరడజనుసార్లు చూసుకున్నాడు. ఈవిషయంలో తనకుకలిగిన సంతోషాన్ని పట్టలేకుండా వున్నాడు. ఎవరితోనన్నా స్నేహితుల్లో చెప్తే ఎగతాళిచేస్తారేమో అని భయపడ్డాడు. మళ్ళీ ఆలోచన్లు బయలుదేరినయి! ఆవిడకి పెళ్ళిఅయింది భర్తతో కాపురంచేస్తుందికదా. భర్తఉండగా పరాయి మొగవాళ్ళనెందుకూ ఆవిడ అట్లా ఆహ్వానించటం. కన్నెత్తిచూడటం భర్తకు ఆ విషయంతెలిస్తే ఏమనుకుంటాడు. ఒకవేళ తెలిసే ఈవిడ ఈపనిచేస్తున్నదాఅని. లేకపోతే నాతో మాట్లాడాల్సిన రాచకార్యాలేమున్నయిఆవిడకి? నాకింకా పెళ్ళయినాకాలేదు. నేనెప్పుడూ ఆవిడతో మాట్లాడనైనాలేదు. అని పరిపరివిధాలపోయింది అతనిమనసు. ఆపూట భోజనం చేయకుండా బజార్లన్నీ తిరిగివచ్చాడు. ఎవరింట్లోనో "మానస–సంచ–రరే" ఫిడేలుమీద వాయిస్తున్నారు. ఆహా...ఎంతబాగా పలికిస్తున్నాడు అని అనుకున్నాడు సుబ్బారావు. ఆవిడ వ్రాసిచ్చిన చీటిలో సూర్యకాంతం అని సంతకంచేసింది. అబ్బ పేరు ఎంతముచ్చటగావుంది అనుకున్నాడు. మనిషికి ఏమిచెయ్యటానికి తోచక ఉప్పొంగిపోయినాడు.

ఎప్పుడో ఒకసారి ఆఫీసుపనిమీద వాళ్ళింటికివెళ్ళటం...ఆయన జపంచేసుకుంటుంటే... ఆవిడ బయటకువచ్చి జపంచేసుకుంటున్నారని కులుకుతూ చెప్పడం అప్పుడు ఆవిణ్ణిచూడటం తటస్థించింది. సుబ్బారావుకూ ఆవిడకూ కలిగిన పరిచయం అది. ఆ కాస్తపరిచయం ఆహ్వానంగా మార్తుందని ఎవరనుకున్నారు. సుబ్బారావు ఎర్రగా పొడుగ్గా సన్నగా ఉన్నమాట నిజమే. ఆవిధంగా ఉండేవాళ్లు ప్రపంచంలో చాలా మందివుంటారు. తనభర్తకన్నా వాళ్ళు బాగున్నారుకదా అని అందర్నీ వలచటం ధర్మమేనా. ఒకవేళ తను ఎంత 'రంభ' అయితేమటుకు అని తర్కించుకున్నాడు సుబ్బారావు. ఆడవాళ్ళ మనస్తత్వాలు విపరీతంగానూ విచిత్రంగానూ వుంటాయి. మనంచెప్పలేం...అని సమాధానపర్చుకున్నాడు. ఇంతకూ సూర్యకాంతం గారింటికి వెళ్ళటమా వెళ్ళకపోవడమా? రష్యా జర్మనీని ఓడించింది. భేష్ అన్నారందరూ ఇవా

జపానుపై దండెత్తటమా ఊరుకోవడమా? అని ధర్మ సందేహాలు వస్తున్నయి. సామ్రాజ్యవాదులకూ...మహత్తర రాజకీయవేత్తలకు—సుబ్బారావు మధనపడ్తున్నాడు. సూర్యకాంతం ఎంత సుకుమారంగావుందో...పోవటమా పోకపోవటమా...నిజంగా రమ్మనమని ఆహ్వానించింది. కాఫీహోటలకు వెళ్ళి కాఫీ త్రాగుతున్నాడు. పోవటమా పోకపోవటమా అని అడిగింది కాఫీ...పోవటమే...అన్నాడు బిల్లుతీసుకుని. బయట పడ్డాడు. గుంపులు గుంపులుగా జనం గుమిగూడి ఒకరిమీద ఒకరుపడి పేపర్లు చదువుకుంటున్నారు. "హిట్లరు మరణించాడా?" తాటికాయాల్లాంటి అక్షరాల్తో అచ్చుకొట్టారు పేపర్లలో ఊహుం—'సూర్యకాంతం పిలుస్తున్నది, అని గుంపులోంచి తోసుకుని గబగబా నడిచాడు. ఇంటికివచ్చాడు ఏవిధంగా డ్రెస్సు వేసుకుంటే బావుంటుందో తెల్సుకోలేక పోయినాడు. 'నేచురల్'గా వుంటేనే బావుంటుంది ఈ వైపరీత్యాలెందుకు అనుకుని ఒకమాదిరిగా మాసిపోయిన చొక్కా, ఖద్దరులుంగీ వేసుకుని (తలఅంతా బాగా దువ్వుకోలేదు) సూర్యకాంతం ఇంటికి బయలుదేరాడు. సూర్యకాంతం భర్త ఇంట్లోవుంటే ఎట్లా? ఒకవేళ నేను పోయేసమయం ఆయన లేనిసమయం అవుతుందేమో....పోంగానే దగ్గరకువచ్చి నేను మిమ్మల్ని ప్రేమించాను అని ఘట్టిగా కౌగలించుకుంటుందేమో. ఇంకా ఏంచేస్తుందో? రోడ్డుమీద పోతున్నంతసేపు ఏదోవిధమైన ఆలోచన్లు...

ఇంటికిరాగానే "ఓహో వచ్చారే...రాండి"అన్నది "అవును వచ్చాను" అన్నాడు. పదినిమిషాలు మాట్లాడింతరువాత వేడి టీ ఇచ్చింది. ఇంట్లో...ఆయన ఎక్కడికి వెళ్ళారని అడిగాడు. సుబ్బారావు అనుకున్నట్టుగా ప్రేమనుగురించి కొంచెం చెప్పింది. నిజంగా ఆడవాళ్ళకేం బాగా తెలుసు ప్రేమనుగురించి మగవాళ్ళకన్నా? అని అనుకున్నాడు సుబ్బారావు. చేతికచెయ్యి తగిలిస్తూ దగ్గరగావచ్చి కూచుంది. సుబ్బారావుకు ఏదో అడగాలని బుద్ధిపుట్టి "మీరూ చాలా బావుంటారండీ" అన్నాడు. "మీరు మన్మధుడిలా ఉన్నా"రని కౌగలించుకుంది సూర్యకాంతం. సుబ్బారావు ఉక్కిరి బిక్కిరయి...ఏమిటి ఇంత దారుణం...మేనేజరుగారి భార్య...తనను కౌగలించుకోవడం...నేను వట్టి గుమాస్తానేగా...అనుకున్నాడు సుబ్బారావు. తనకు తెలీని ఆనందం అనుభవించాడు సుబ్బారావు. ఆడవాళ్ల శరీరాలు ఎంత మృదువుగా వుంటయి...అనుకున్నాడు. సంభాషణ సగం జరిగింతరువాత ఆయనెప్పుడు జపాలు చేసుకుంటారేమండీ...అని అడిగాడు...సుబ్బారావు. "సుబ్బారావూ...నీకు తెలియదయ్యా...ఇహం...పరం...అని కొన్ని ఉన్నాయి. పుణ్యం...స్వర్గం...స్వర్గలోకంగేటు...అని మరికొన్ని ఉన్నాయి. ఈ జపాలూ, ఈ నిష్టలూ చేస్తే అక్కడకు చేరుతారట. బతికిన నాలుగునాళ్ళూ హాయిగా వుందామనిలేదు. ఏకాదశిపూట ఉపోషాలుచేసి, మామూలు శనివారాల్లో రాత్రికి అన్నం తినకుండా...రోజూ ముప్పూట జపంచేసి, శరీరానికి శ్రమ ఇచ్చి హైరున పట్టం ఎందుకూ..." సూర్యకాంతం చెప్పే మాటలన్నీ జాగ్రత్తగా విన్నాడు సుబ్బారావు. అవన్నీ నిజంగానే అన్పించినయి. సూర్యకాంతం రెండోపెళ్ళి పెళ్ళాం అని నిశ్చయానికి వచ్చాడు. "అబ్బ మీరెంత బావున్నారండీ..." అని కౌగలించుకుని మూడుసార్లు ముద్దెట్టుకున్నాడు. సుబ్బారావుకు ఒళ్ళు తెలీని మైకం వచ్చింది...ఏవేవో మాట్లాట్టం మొదలు పెట్టాడు. సుబ్బారావు ఎర్రని ముఖం కందిపోయింది.

"నేనిహ వెళ్తాను...పోనివ్వరూ..." అని దీనంగా అడగాడు సుబ్బారావు...—రేగిన సుబ్బారావు జుట్టును సవరిస్తూ..."రేపు సాయంత్రం తప్పకుండా రావాలి...సర్కస్‌కు వెళ్తారు...వాణ్ణి పంపిస్తాలే?" అని చెప్పి ఊరికే ఏడ్వటం మొదలుపెట్టింది సూర్యకాంతం...చడీ చప్పుడు లేకుండా వెళ్లాడు సుబ్బారావు. ఇంటికి—

మర్నాడు—

సుబ్బారావు...మేడమీద గదిలో...మంచంమీద సూర్యకాంతం వడిలో పడుకుని కబుర్లు చెప్తున్నాడు...బయట పిండారబోసినట్లు వెన్నెల కాస్తూవుంది..."ఆయన వస్తారేమో"...అన్నాడు భయపడుతూ సుబ్బారావు..."ఆయన సర్కస్‌కు వెళ్ళారోయి! పులులూ సింహాలూ చూస్తున్నారేమో..."ఎన్ని విషయాలో మాట్లాడింది సూర్యకాంతం. "నాకు నీ దగ్గర ఉండాలని ఉంది" అన్నది సుబ్బారావుతో..."అమ్మోపీక నులిమెయ్యరూ మనవాళ్ళు" అన్నాడు సుబ్బారావు. "నీదివత్తి, పిరికిగుండె" అన్నది సుబ్బారావును. సుబ్బారావు కొంచెంసేపు మహదానంద పడ్డాడు. సూర్యకాంతం తనను కోరికేస్తుందని ఎప్పుడూ అనుకోలేదు...

సర్కస్ మధ్యలో ఆపేశారు. ఎంచేతో ఆయన ఇంటికి రాక తప్పిందికాదు. వచ్చి తలుపి తట్టే ఎంతసేపటికి ఎవరూ రాలేదు. జవాను నిద్రపోతున్నాడేమో..సూర్యం...అనిపిలిచాడు ఊహు...జవాబు రానేలేదు. దొడ్డివైపు గుండెలో పలికివచ్చి సరాసరి మేడమీదికి వెళ్ళాడు. గదిలోండి వెకవెకలూ పకపకలూ........ ఆయనకు వళ్ళుమండి పోయింది. కిటికిలోంచి చూశాడు. గుండెలు పగిలేంతపని అయింది; సూర్యం అనిపిలిచాడు. మసక వెల్తుర్లో ఆయన ముఖాన్ని చూడగలిగేడు సుబ్బారావు. సుబ్బారావుకు తనగుండే ఆగిందా ఉన్నదాఅనే అనుమానం వచ్చింది. సుబారావు ఖైదీవలె తలవంచి నిల్చున్నాడు. ఆయనదగ్గరకు వచ్చి..."నీకు బద్ధిలేదూ—" అని ఏవేవో అన్నాడు. కాని




ఆరోగ్యజీవనము

మీ అందుబాటులోనే వుంది

మనం ప్రకృతికి దూరమౌతున్నాము
అటులనే ఆరోగ్యానికినీ

కాని, గృహిణి ఆరోగ్యముగ వుండనియెడల మొత్తము గృహమే అనారోగ్యమై అనాకర్షణతమై వుంటుంది. స్త్రీ ఆరోగ్యమును ఏ పరిస్థితులందైనను కాపాడుకోవాలి. స్త్రీకి ఆరోగ్యజీవనము అందుబాటులోనే వుంది.
"లోధ్ర" స్త్రీలకు ఆరోగ్యజీవనమును ప్రసాదిస్తుంది. లోధ్ర సేవనము గర్భాశయ రోగములను నిర్మూలించి సౌందర్య సౌఖ్యజీవనమును ప్రసాదిస్తుంది.

సుదతుల సౌఖ్య సౌందర్య జీవనమునకు

లోధ్ర

కేసరి కుటీరం లిమిటెడ్., మద్రాసు.

తెలుగుజిల్లాలకు, నైజాముకు ఏజెంట్లు:
సీతారాం జనరల్ స్టోర్సు, బెజవాడ.

సూర్యాన్ని మాత్రం కొట్టలేదు. సుబ్బారావుని నా నామాటలూ అడిగాడు. సుబ్బారావు ఏమీ మాట్లాడకుండా నిల్చున్నాడు...ఈ పరిస్థితుల్లో తనని ఉరిదీస్తే బావుండుననుకున్నాడు సుబ్బారావు. ఘనకార్యం చేశావ్ గాని ఇంటికి వెళ్ళు వాయి..." అన్నాడు.

సుబ్బారావు మేడమెట్లు దిగుతూ..."నేను తప్పుచేశానా?" అనుకున్నాడు. ఉహుం అని ఎవరో జవాబు చెప్పినట్లయింది అతనికి...

నలుగురు పెద్ద మనుషులకే తెలిసిందరి. ఆయన మాత్రం పెళ్ళాన్ని వదలి పెట్టాడు. సుబ్బారావుమీద కేసు పెట్టే ప్రయత్నంలో ఉన్నారు. మధ్యవర్తుల సహాయంవల్ల సుబ్బారావును ఒకమాట అడిగారు...చేసింది తప్పు. అని క్షమాపణ వేడుకుంటే తనభార్యను సుబ్బారావు దగ్గరే ఉంచుకోచ్చు అని. సూర్యకాంతం భర్తకు జీవితంమీద రోతపుట్టింది. సూర్యకాంతం, తను సుబ్బారావు దగ్గిరే ఉండిపోతానన్నది. "మహారాణీలాగ వుండుతల్లీ..." అన్నాడు ఆయన. ఇప్పుడు సుబ్బారావు క్షమాపణ వేడుకోవాలి కాళ్ళమీదపడి...అప్పటికాయన కృతార్థుడవుతాడు. సూర్యకాంతం సుబ్బారావుదగ్గరవచ్చినిల్చున్నది."సుబ్బారావూ క్షమాపణ వేడుకో ఆయన అక్కడే వున్నాడు. లేకపోతే వ్యవహారం కోర్టుదాకా పోయి... గందరగోళం అవుతుం"దని దగ్గరున్న వాళ్ళన్నారు...

"నేను తప్పుచేశానా?" అని సందేహపడ్తున్నాడుసుబ్బారావుశూన్యంలోకి చూస్తూను. నీవు తప్పుచేశావా? అని అడిగింది ఆకాశం. "నేను తప్పుచేశానా?" అని అనుకున్నాడు సుబ్బారావు.




బెస్ట్ అండ్ కంపెనీ లిమిటెడ్
పోస్టు బాక్సు 63. మద్రాసు.